బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడు నాగరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుధాకర్‌గౌడ్

బీబీనగర్, జూలై 7 : మండలంలోని రాయరావుపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జితోజు నాగరాజుచారి ఇటీవల మృతిచెందాడు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ఆదివారం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్‌రెడ్డి, మంచాల రవికుమార్, బొర్ర రమేశ్, కొలను దేవేందర్ రెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు నాగరాజు

నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు నాగరాజు

ఆత్మకూరు(ఎం), జూలై 7 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు చుంచు నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం మాట మార్చడం సరికాదన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తే అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. నిరుద్యోగులను అణిచివేయాలని చూస్తే వారు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్వీ మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేశ్, నాయకులు కదిరే నవీన్, పంజాల రాజు, వినయ్, మణికుమార్, విజ్ఞేశ్ పాల్గొన్నారు.

25న మద్దెలమ్మ బోనాలు

మాట్లాడుతున్న ఆలయ అధ్యక్షుడు సురపల్లి రాము

భూదాన్‌పోచంపల్లి, జూలై 7 : పద్మశాలీల ఆరాధ్యదైవం మద్దెలమ్మ బోనాలను ఈ నెల 25న పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు సూరపల్లి రాము తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో నిర్వహించిన ఆలయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రావణ మాసంలో బోనాలు నిర్వహించాలని తీర్మానించామని, ఇందుకు పద్మశాలీలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శి కడవేరు రమేశ్, కోశాధికారి తడక వెంకటేశం, సీత రాజేంద్రప్రసాద్, మెరుగు యతీనందం, కడవేరు చంద్రమౌలి, దోర్నాల మధుసూదన్, ధర్మకర్తలు సీత భాస్కర్, సురపల్లి వాసుదేవ్, మంత్రి రాములు, చిక్క భిక్షపతి పాల్గొన్నారు

మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి : సీపీఎం

ధ్వంసమైన మట్టి రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట(వలిగొండ), జూలై 7: వలిగొండ మండలం కేర్చిపల్లి, సుంకిశాల గ్రామాల మధ్య ధ్వంసమైన మట్టి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ నాయకులు కేర్చిపల్లి, సుంకిశాల గ్రామాల మధ్య ధ్వంసమైన మట్టి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిరోడ్డు పూర్తిగా ధ్వంసమవడంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందాడి సత్తిరెడ్డి, కల్కూరి ముత్యాలు, దయ్యాల సత్యరాములు, లోడె మల్లేశం, కందకట్ల సాయిరెడ్డి, మల్లేశం, ఐలయ్య, శ్రీను, జంగయ్య, సాయిరెడ్డి పాల్గొన్నారు.

రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని వినతి

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న బాధితులు

భువనగిరి కలెక్టరేట్, జూలై 7 : రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ త్రిబుల్ ఆర్ బాధితుల సంఘం నాయకులు ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్‌మల్లన్నను హైదరాబాదులో వేరువేరుగా కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా త్రిబుల్‌ఆర్ బాధితుల సంఘం నాయకులు మాట్లాడుతూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ భువనగిరి ప్రాంతం నుంచి తీసుకు వస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చి రాయగిరి ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో సంఘం నాయకులు అవిశెట్టి పాండుయాదవ్, కోటల అనిల్, సామల మధు, బొజ్జ రమేశ్, సాదనమైన స్వామి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు మంజూరు చేయాలి: సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు వెంకటేశ్

ఆలేరురూరల్, జూలై 7 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు చెక్క వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరులో విలేకరులతో మాట్లాడారు. చాలా మంది పేదల వద్ద రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నారన్నారు. ప్రభుత్వం అర్హులను గుర్తించి కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు ఆంజనేయులు, స్వామి, వాసుదేవ్, అండాలు, భాగ్య, మంజుల, రవి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి కల్యాణోత్సవ సేవ

స్వామివారి నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూలై 7: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో ఆదివారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహనంపై ఊరేగించారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్ర నామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. సాయంత్రం వేళలో స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్‌సేవ చేపట్టారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులతో తిరుమాఢవీధులు, క్యూ కాంప్లెక్స్ సందడిగా మారింది. క్యూలైన్లు, ప్రసాదవిక్రయశాల, లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట వద్ద భక్తులు అధికంగా కనిపించారు. సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. స్వామివారిని దర్శించుకొని వస్తున్న భక్తుల తలపై అర్చకులు స్వామివారి శఠగోపం ఉంచి ఆశీర్వాదం చేశారు. ఇక నుంచి స్వామివారిని దర్శించుకునే భక్తులందరికీ శఠగోపం పెట్టనున్నట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 49,02,345 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈవో పేర్కొన్నారు.

భక్తులకు శఠగోపంతో ఆశీర్వదిస్తున్న అర్చకుడు

ఈఓ ఆకస్మిక తనిఖీలు

యాదగిరిగుట్ట కొండకింద లక్ష్మీనరసింహస్వామి సాంస్కృతిక పాఠశాలలో ఆలయ ఈఓ భాస్కర్‌రావు ఆదివారం తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు ఇబ్బందులు వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవసరమైతే కొత్తగా బెంచీలు, కుర్చీలు, విద్యార్థులకు డ్రెస్‌ను కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. కొండకింద కల్యాణకట్ట, అన్నదాన సత్రం, సత్యనారాయణ వ్రత మండపం, లక్ష్మీ పుష్కరిణిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

యాదగిరిగుట్టలో జెండావిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాదగిరిగుట్ట, జూలై7: ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మార్పీఎస్ పట్టణాధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్‌మాదిగ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి దానికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నిర్వహించిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండలాధ్యక్షుడు సుంచు ప్రేమ్, సీనియర్ నాయకులు భిక్షపతి, గోపి నాగరాజు, మాటూరి నవీన్, వద్దిగళ్ల రాజు, బూడిద నవీన్, సింహాద్రి, చంటి, శివ, క్రాంతి పాల్గొన్నారు.

రామన్నపేట(వలిగొండ) : వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బ దానయ్య, సలిగంజి భిక్షపతి, కందుల అంజయ్య, సాయిని యాదగిరి, పవన్‌కుమార్, సహదేవ్, కిషన్, ప్రసాద్, మల్లేశం పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్వీ మండల ప్రధానకార్యదర్శి మణికుమార్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన మణికుమార్

ఆత్మకూరు(ఎం),జూలై7: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్వీ మండల ప్రధానకార్యదర్శి కూరెళ్ల మణికుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.

మండల అర్చక సంఘం కార్యవర్గం ఎన్నిక

రాజాపేట, జూలై 7 : ధూప దీప నైవేద్య సంఘం, మండల అర్చక సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మ కిశోర్, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖరశర్మ, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, సహాయ కార్యదర్శిగా విష్ణు, కోశాధికారిగా పాండురంగస్వామిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కృష్ణ, విక్రమ్‌శర్మ, వెంకట్‌భాస్కర్, ఉపేంద్ర, అంబరీశ్‌కుమార్, సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

నిత్యం యోగా సాధనతో ఆరోగ్యం

- యోగా అధ్యాపకుడు పాండు

చౌటుప్పల్‌రూరల్, జూలై 7 : నిత్యం యోగా సాధన చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని మండలంలోని ఎస్‌లింగోటం గ్రామ యోగా ధ్యానమందిర్ అధ్యాపకుడు పాలకుర్ల పాండు అన్నారు. ధ్యానమందిర్ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఆదివారం సర్వే జనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా అధ్యాపకుడిని ఫౌండేషన్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో యోగా సెంటర్ భవన నిర్మాణ దాత సోమ జనార్ధన్‌రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోమ శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు గంగాపురం గంగాధర్, బాతరాజు లింగస్వామి, రాచ శ్రీనివాస్, గోవర్ధన్, పాపయ్య పాల్గొన్నారు.

'ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి'

బొమ్మలరామారం, జూలై 7 : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసరి పాండు కోరారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం ఆయన సీపీఎం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేరుకు ముగ్గురు వైద్యులున్నా ప్రతిరోజూ ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పీహెచ్‌సీని 50 పడకల ఆస్పత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, ముక్కెర్ల పున్నమ్మ, నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలతో వృద్ధుడు బలన్మరణం

రామన్నపేట, జూలై 7: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మండలంలోని ఇస్కిల్ల గ్రామానికి చెందిన అన్నారపు యాదయ్య (65) శనివారం రాత్రి బలన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అన్నారపు యాదయ్య కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. దాంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో పురుగులమందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి రామన్నపేట దవాఖానకు తరలించారు. వైద్యుల సూచన మేరకు నల్లగొండ ప్రభుత్వ దవఖానకు తరలించారు. పరిస్థితి విషమించి శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

భువనగిరి కలెక్టరేట్, జూలై 7 : విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వద్ది శంకరయ్య(45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతిరోజూ లాగే తన వరి పొలానికి నీరు పెట్టేందుకు ఆదివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. ఈ క్రమంలో పొలం వద్ద విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పొలానికి వెళ్లిన శంకరయ్య ఇంటికి రాక పోవడంతో కుమారుడు, కూతురు కలిసి బావి వద్దకు వెళ్లి చూడగా విద్యుదాఘాతంతో మృతి చెంది ఉన్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోశ్‌కుమార్ తెలిపారు.

ఆకట్టుకుంటున్న వాల్ పెయింటింగ్స్

కూరెళ్ల ప్రాథమిక పాఠశాల గోడలపై వేసిన చిత్రాలు

ఆత్మకూరు(ఎం), జూలై 7 : బాలకార్మిక వ్యవస్థను నిర్మించాలని, బాలలు పనిలో కాకుండా బడిలో ఉండాలంటూ మండలంలోని కూరెళ్ల ప్రాథమిక పాఠశాల గోడపై వేయించిన పెయింటింగ్స్ ఆకట్టుకుంటున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రమేశ్ వేయించిన ఈ చిత్రం తల్లిదండ్రులను ఎంతగానో ఆలోచింపజేస్తున్నది. ప్రతి రోజు పాఠశాలకు వచ్చే విధ్యార్థులు, తల్లిదండ్రులు ఈ చిత్రాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

రామన్నపేట, జూలై 7: మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన కె. సురేశ్ ట్రాక్ మెంటెనర్‌గా పని చేస్తున్నాడు. అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకర్‌రావు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తాను రూ.10వేలతో పాటు యూనియన్ తరపున రూ.10వేలను అందించారు. ఆయన వెంట యూనియన్ నాయకులు కె. వెంకటేశ్, వై. నాగిరెడ్డి, సాయిరాం, నర్సింహారావు, స్వామి, భిక్షపతి సత్యనారయణ, రాజశేఖర్ ఉన్నారు.

నిరుపేదకు గ్రామస్తుల సాయం

రాజాపేట : మండల కేంద్రంలోని కొత్త కాలనీకి చెందిన తాళ్లపల్లి వెంకటేశ్ ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. అతడిది నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులంతా కలిసి చికిత్స కోసం ఆదివారం రూ.16 వేలు అందించారు. కార్యక్రమంలో కోయ ఉపేందర్, అశోక్‌గౌడ్, తిరుమలేశ్, రాజు, సత్యనారాయణ, జశ్వంత్, బీరయ్య, సిద్దులు, శ్రీనివాస్, నరసయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి

- క్లబ్ మాజీ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి

లయన్స్ క్లబ్ కొత్త కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రవీందర్

నకిరేకల్, జూలై 7 : లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయాలని పీఎంజేఎఫ్ మాజీ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి సూచించారు. నకిరేకల్ పట్టణశివారులోని తాటికల్ వృద్ధాశ్రమంలో ఆదివారం పీఎంజేఎఫ్ లయన్ రే పాల మదన్‌మోహన్ ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం జిల్లాలో సేవలందించడంలో ముందంజలో ఉందన్నారు. క్లబ్ అధ్యక్షుడిగా బి. ప్రకాశ్‌రావు, కార్యదర్శిగా ఎన్. సూర్యచందర్‌రావు, కోశాధికారిగా శివ కోటి ఆంజనేయులు, లయన్స్ నవ్య క్లబ్ అధ్యక్షురాలిగా నెమరు గొమ్ముల రమాదేవి, కార్యదర్శిగా పద్మజ, కోశాధికారిగా యల్లపురెడ్డి రఘునమ్మ, లయన్స్ సెంటేనియల్ క్లబ్ అధ్యక్షుడిగా వంటిపాక సోమేశ్, కార్యదర్శిగా ప్రేమ్ నాథ్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్, జోన్ చైర్మన్ ఉప్పల వెంకటరమణ, రామ్మోహన్‌రావు, కడారి అనిత పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

మోత్కూరు, జూలై7: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గుండాల మండలంలోని పెద్ద పడిశాలకు చెందిన చిన్నబోయిన మల్లయ్య, రాములు బైక్‌పై మోత్కూరు నుంచి స్వగ్రామం బయల్దేరారు. మండలంలోని రాజన్నగూడెంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా పోసిన కంకర రోడ్డుపై బైక్ అదుపు తప్పి కింద పడ్డారు. దాంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది అక్కడికి చేరుకొని భువనగిరి ప్రభుత్వ దావఖానకు తరలించినట్లు వాహనం పైలెట్ సోమేశ్ తెలిపారు.

మోటకొండూర్ ఎస్ఐగా పాండు

మోటకొండూర్, జూలై 7 : మోటకొండూర్ మండల ఎస్ఐగా ఎస్.పాండు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు చైత్యనపురి పోలీస్ స్టేషన్‌లో పని చేసిన ఆయన బదిలీపై మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా సహకరించాలని కోరారు.

ఓబీసీ మోర్చా పట్టణాధ్యక్షుడిగా నరేశ్

యాదగిరిగుట్ట, జూలై 7: యాదగిరిగుట్ట పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మందోజు నరేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ పట్టణాధ్యక్షుడు కర్రె ప్రవీణ్ తెలిపారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు బందారపు మల్లేశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గుజ్జ జడ్పీహెచ్ విద్యార్థులు

యాదగిరిగుట్ట: ఉపాధ్యాయులతో దాతారుపల్లి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం, జూలై 7: మండలంలోని గుజ్జ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, శ్రీరాము రెడ్డి, రాములు, శ్రీనివాస్‌రావు, విద్యాసాగర్, పూర్వ విద్యార్థులు జగదీశ్వర్, మైమున, అనిత, నారాయణ, శ్రీనివాస్, జితేందర్, లింగస్వామి పాల్గొన్నారు.

దాతారుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో..

యాదగిరిగుట్ట : మండలంలోని దాతారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన అధ్యాపకులు భూపాల్ రెడ్డి, చంద్రయ్య, వెంకటరామిరెడ్డి, జైనొద్దీన్, లింగయ్య, నరసయ్య, పాండు భిక్షపతి, రామకృష్ణ, ధనమూర్తి, మురళిని సన్మానించారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2002-2003 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక బాలాజీగార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి గురువులు పార్థసారథి, నరసింహాచారి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అరుణను శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు లింగస్వామి, నరసింహ, మహేందర్, సైదులు, కుమార్, గీత, సంపతి, రాధ, రోజా పాల్గొన్నారు.

ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో..

ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1994-99 బ్యాచ్‌కు చెందిన ఐదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో కలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు ప్రభావతి, శ్రీనివాస్‌రెడ్డి, గోలనుకొండ మల్లేశంను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రుద్ర ఉమా మహేశ్వరి, పుట్టపాక నరసింహ, ఉడుగు శ్రీకాంత్, కొండమడుగు శ్రీనివాస్, బండారు నరేందర్ రెడ్డి, గోలకొండ వెంకటేశ్, కొండమడుగు కృష్ణస్వామి, శ్రీశైలం, సుదర్శన్, బండారు బాల్‌రెడ్డి, ధనశేఖర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కృష్ణ, లింగస్వామి, శ్రీకాంత్, రజిత, అనూరాధ, రజని, బాలమణి, కవిత, వాణి, శారద, పద్మ పాల్గొన్నారు.

తంగడపల్లిలో..

చౌటుప్పల్‌రూరల్ : తంగడపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. చిన్ననాటి స్నేహితులందరూ తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

భూదాన్‌పోచంపల్లి : ఉపాధ్యాయులతో కలిసి సమ్మేళనంలో పాల్గొన్న వంకమామిడి జడ్పీహెచ్ఎస్, ముక్తాపూర్ యూపీఎస్ విద్యార్థులు

చౌటుప్పల్‌రూరల్ : సమ్మేళనంలో పాల్గొన్న తంగెడపల్లి పూర్వ విద్యార్థులు